

నీరసించిన నీటి పథకాలు



మచిలీపట్నం మండలం పెదయాదర గ్రామంలోని తాగునీటి చెరువు

జిల్లాకు పొంచి ఉన్న తాగునీటి ఎద్దడి

- నెలరోజుల కిందటే కాలువలకు నీటి విడుదల నిలిపివేత
- చెరువుల్లో తరుగుతున్న నీటి వనరులు
- నిధులు లేక పంచాయతీల సతమతం

> రానున్న వేసవిలో తీరప్రాంత గ్రామాల్లో తాగునీటి ఎద్దడి పొంచి ఉంది. సాగునీటి కాలువలకు నీటి విడుదలను నెలరోజుల క్రితమే నిలిపివేయడంతో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశంపై గందరగోళం నెలకొంది. పులిచింతల ప్రాజెక్టులో 15 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని, ఇందులో నుంచి తాగునీటి అవసరాలకు ఎంతమేర నీటిని విడుదల చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం నగరపాలక సంస్థ, మచిలీపట్నం మండలం, పెడన పురపాలక సంఘం, గూడూరు, మండలానికి తాగునీటిని సరఫరా చేసేందుకు తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ప్రధాన ఆధారం. ఈ ట్యాంకు నిర్వహణకు పెడన పురపాలకసంఘం తనవంతుగా కొంతమేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఈ బిల్లులు చెల్లించకుండా పెడన పురపాలకసంఘం జాప్యం చేస్తోంది. దీంతో రానున్న వేసవిలో తరకటూరు సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నుంచి పెడన పురపాలక సంఘానికి తాగునీటిని ఎంతమేర విడుదల చేస్తారో తెలియని స్థితి. తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి 11.50 కిలోమీటర్ల దూరంలో మచిలీపట్నంలోని పుట్లమ్మచెరువుకు నీటిని పంపింగ్ చేయాలి. తరకటూరు నుంచి మచిలీపట్నం వరకు ఉన్న పైప్‌లైన్‌కు పలుచోట్ల లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతున్నా పురపాలకశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తాగునీటిని పొదుపుగా వాడే కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం కార్పొరేషన్, పెడన పురపాలకసంఘాల్లో రోజు విడిచి రోజు తాగునీటి విడుదల చేస్తున్నారు.

తాగునీటి చెరువుల్లో తరుగుతున్న నిల్వలు

జిల్లాలో 266 తాగునీటి చెరువులు ఉన్నాయి. డిసెంబరులోనే కాలువలకు నీటి విడుదలను నిలిపివేయడంతో చెరువులను నీటితోపింపే అవకాశం లేదు. వేసవి ప్రారంభం కాకముందే చెరువుల్లోని నీటివాడకం పెరుగుతోంది. మరో 20 నుంచి నెల రోజులపాటు అధిక శాతం తాగునీటి చెరువుల్లో నీటిమట్టం తగ్గిపోతుందని, కాలువలకు నీటిని విడుదల చేస్తే చెరువులను నింపుతామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కాలువలకు మలివిడతగా నీటిని విడుదలచేసే అంశంపై తమకు ఎలాంటి అధికారిక సమాచారమూ ఇంతవరకు రాలేదని అంటున్నారు.

పంచాయతీల్లో నీటి పథకాలకు మరమ్మతులు కరువు

పంచాయతీ నిధులతో నడిచే గ్రామీణరక్షిత తాగునీటి పథకాలు జిల్లాలో 245 ఉన్నాయి. వీటికి సంబంధించిన చెరువులను కూడా నీటితో నింపాల్సి ఉంది. పంచాయతీల్లో తాగునీటిని పంపింగ్‌చేసే మోటార్లకు రిపేర్లు, పైప్‌లైన్లకు కనీస మరమ్మతులు చేసేందుకు నిధుల కొరత వెంటాడుతోంది. పైప్‌లైన్ మరమ్మతులు చేయాలని సర్పంచ్‌లు కోరుతుంటే బిల్లులు ఇప్పించే బాధ్యత మీరు తీసుకుంటారా అని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు.

పడకేసిన మల్లేశ్వరం మంచినీటి పథకం

బంటుమిల్లిలో మల్లేశ్వరం మంచినీటి పథకం పూర్తిగా నిలిచిపోయింది. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లోని 16 గ్రామాలకు రక్షిత మంచినీరు సరఫరా కావాల్సి ఉంది. గతంలో రూ.80లక్షల అంచనాలతో ఈ పథకం పనులు ప్రారంభించి, కొంతమేర చేసి నిలిపివేశారు. ఈ మంచినీటి పథకానికి సంబంధించి ఫిల్టర్‌బెడ్లు పాడైపోయినా మూడు సంవత్సరాలుగా వీటికి కనీస మరమ్మతులు చేయలేదు. ప్రజాసంఘాల నాయకులు ఈ తాగునీటి పథకాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలుమార్లు ఆందోళనలు చేసినా ఎవ్వరూ పట్టించుకోలేదు. దీంతో ఈ 16 గ్రామాల ప్రజలు మినరల్ వాటర్‌ప్లాంట్‌ల నుంచి 10 లీటర్ల నీటిని ఐదు రూపాయలకు కొనుగోలు చేసి తాగుతున్నారు. నాగాయలంక మండలం సొర్లగొంది తదితర గ్రామాల్లో వర్షాకాలంలోనే తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. తీర ప్రాంత గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పినా ఆ దిశగా పనులు కార్యరూపం దాల్చలేదు.



దూడూ బసవన్న...

రోజుల తరబడి రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో కదలిక లేదు. పండుగలూ పబ్బాలూ వదులుకొని దీక్షలు చేపట్టినా కనికరం లేదు. తమకు ఇచ్చిన హామీని అమలు చేయమని ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రభుత్వ పెద్దలు చెవికెక్కించుకోవడం లేదు. తమ మొర ఆలకించమంటూ 21వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీలు సోమవారం బందరులో గంగిరెద్దుకు వినతిపత్రం ఇచ్చి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

బెజవాడలో అమృత్ సందడి

ఉదయం 8.30 గంటలకు బెంగళూరు పయనం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : బెజవాడ రైల్వే స్టేషన్‌లో అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సందడి చేసింది. ఆదివారం రాత్రి విజయవాడకు చేరుకున్న ఈ రైలు ఇక్కడే కోచింగ్ డిపోలో ఉంది. సోమవారం ఉదయం 8.30 గంటలకు విజయవాడ నుంచి బెంగళూరుకు బయలుదేరింది. రైల్వే ఏడీఆర్ఎం ఇతర అధికారులు ఈ రైలుకు స్వాగతం పలకటంతో పాటు, పైలట్‌కు అభివాదం చేస్తూ రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వందేభారత్ రైలు తరహాలోనే అమృత్‌భారత్ రైలు కూడా ఎంతో ఆకర్షణీయంగా ఉంది. వందేభారత్ రైలు శ్వేత వర్ణంలో ఉండగా.. ఇది పూర్తిగా కాషాయ రంగులో ఉంటుంది. స్లీపర్, ఏసీ, జనరల్ భోగీలతో అన్ని వర్గాలకు అందుబాటులో ఈ రైలు ఉంటుంది. మాల్దా టౌన్ వయా విజయవాడ, బెంగళూరుల మధ్యన ఈ రైలు నడుస్తుంది. ఈ కోచ్‌లో సౌకర్యవంతమైన స్లీపర్ బెర్తులు ఉన్నాయి. అన్నీ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు కావటంతో ఆకర్షణీయంగానూ ఉన్నాయి.



బుక్ ఫర్ వాక్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పుస్తకాల సందడి

- ఉత్సాహంగా సాగిన బుక్ ఫర్ వాక్

విజయవాడ సిటీలైఫ్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : పుస్తక మహోత్సవానికి వస్తున్న పాఠకుల సంఖ్య పెరుగుతోంది. విజయవాడ, గుంటూరు, ప్రకాశం, ఏలూరు జిల్లాల నుంచి పాఠకులు భారీగా పుస్తక మహోత్సవానికి వచ్చారు. విద్యాసంస్థలకు సెలవు కావడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చారు. కొన్ని విద్యాసంస్థలు పుస్తక మహోత్సవాన్ని బుక్ టూర్‌గా ప్రకటించుకున్నాయి. ఒక్కో విద్యాసంస్థ ఒక్కో రోజున విద్యార్థులను పుస్తక మహోత్సవానికి తీసుకొస్తున్నాయి. పుస్తక మహోత్సవానికి వస్తున్న పాఠకుల సంఖ్య పెరుగుతుండడంతో ప్రచురణకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పుస్తక మహోత్సవంలో చిన్నపిల్లలకు సంబంధించిన పుస్తకాలను పాఠకులు కొనుగోలు చేస్తున్నారని ప్రచురణకర్తలు చెబుతున్నారు. ఇప్పటి వరకు పుస్తక మహోత్సవంలో అడుగుపెట్టని వారు ఈసారి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ప్రతిభావేదిక వద్ద నిర్వహిస్తున్న పేపర్ క్రాఫ్ట్ శిక్షణ కార్యక్రమంలో చిన్నారులు ఎక్కువగా పాల్గొంటున్నారు. పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులను ఇక్కడికి తీసుకొస్తున్నారు. పుస్తక మహోత్సవంలో సోమవారం పాఠకుల సందడి బాగా కనిపించింది. సీనియర్ సిటిజన్స్ ఆధ్యాత్మిక పుస్తకాల కొనుగోలుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. అటు తెలంగాణలోను పోటీ పరీక్షలకు నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున వాటికి సంబంధించిన పుస్తకాలను, చరిత్రకు సంబంధించిన పుస్తకాలను యువకులు కొనుగోలు చేస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో గ్రూపు 2 పరీక్షలు నిర్వహించనున్నందున ఆ పోటీ పరీక్షల పుస్తకాలను బాగానే కొనుగోలు చేస్తున్నారు. బుక్ ఫర్ రన్ పేరుతో నగరంలో ప్రదర్శనలో భారీ సంఖ్యలో పుస్తక ప్రియులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా బుక్ ఫర్ వాక్



విజయవాడ సిటీలైఫ్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : పుస్తక మహోత్సవానికి వస్తున్న పాఠకుల సంఖ్య పెరుగుతోంది. విజయవాడ, గుంటూరు, ప్రకాశం, ఏలూరు జిల్లాల నుంచి పాఠకులు భారీగా పుస్తక మహోత్సవానికి వచ్చారు. విద్యాసంస్థలకు సెలవు కావడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చారు. పుస్తక మహోత్సవం ప్రారంభం నుంచి విద్యార్థులు వస్తూనే ఉన్నారు. కొన్ని విద్యాసంస్థలు పుస్తక మహోత్సవాన్ని బుక్ టూర్‌గా ప్రకటించుకున్నాయి. ఒక్కో విద్యాసంస్థ ఒక్కో రోజున విద్యార్థినీ విద్యార్థులను పుస్తక మహోత్సవానికి తీసుకొస్తున్నాయి. పుస్తక మహోత్సవానికి వస్తున్న పాఠకుల సంఖ్య పెరుగుతుండడంతో ప్రచురణకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పుస్తక మహోత్సవంలో చిన్నపిల్లలకు సంబంధించిన పుస్తకాలను పాఠకులు కొనుగోలు చేస్తున్నారని ప్రచురణకర్తలు చెబుతున్నారు. ఇప్పటి వరకు పుస్తక మహోత్సవంలో అడుగుపెట్టని వారు ఈసారి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ప్రతిభావేదిక వద్ద నిర్వహిస్తున్న పేపర్ క్రాఫ్ట్ శిక్షణ కార్యక్రమంలో చిన్నారులు ఎక్కువగా పాల్గొంటున్నారు. పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకొస్తున్నారు. పుస్తక మహోత్సవంలో సోమవారం పాఠకుల సందడి బాగా కనిపించింది. సీనియర్ సిటిజన్స్ ఆధ్యాత్మిక పుస్తకాల కొనుగోలుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. అటు తెలంగాణలోను పోటీ పరీక్షలకు నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున వాటికి సంబంధించిన పుస్తకాలను, చరిత్రకు సంబంధించిన పుస్తకాలను యువకులు కొనుగోలు చేస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో గ్రూపు 2 పరీక్షలు నిర్వహించనున్నందున పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు.

మంచి పుస్తకాలతో సమాజం

» మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్

విజయవాడ కల్చరల్, జనవరి 1 : మంచి పుస్తకాలతోనే మంచి సమాజం ఉద్భవిస్తుందని, సమాజాన్ని మార్చాలంటే పుస్తకాలు చదవాలని మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవంలో ఐదవ రోజు సోమవారం కేతు విశ్వనాథరెడ్డి సాహితీ వేదికపై నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి వ్యక్తికి సమాజంపై



తనదైన ముద్రవేయాలని, మంచి మార్పులు తేవాలని ఉంటుందన్నారు. కానీ ఆ ఆకాంక్షలను నిజం చేసుకోవాలంటే కావాల్సిన అవగాహన, మార్గదర్శనం మంచి పుస్తకాలలోనే లభిస్తాయన్నారు. తాను ఐఏఎస్ అధికారి కావడానికి పుస్తకాలు చదివే అలవాటు వుండటమే కారణమన్నారు. పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవడం ద్వారా పిల్లలు తమ జీవితాలను తాము కోరుకున్నట్టు మలచుకోవాలని సూచించారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ, పుస్తకం వున్న ఇల్లు విద్యాభివృద్ధులకు నిలయమన్నారు. పిల్లలకూ-పుస్తకాలకు వున్న అనుబంధం మార్కులకూ, హోంవర్కులకూ పరిమితం చేయకూడదన్నారు. పుస్తకం జ్ఞానానికి ప్రధాన మాధ్యమంగా కొనసాగాల్సిన అవసరం వుందని, సమాజంలో బాధ్యత కల వారందరూ ఈ అంశాన్ని పట్టించుకోవాలన్నారు. జాషువా, శ్రీశ్రీ లాంటి కవుల రచనలు, మహాత్మాగాంధీ, అంబేద్కర్ లాంటి మహాపురుషుల జీవితాలను అధ్యయనం చేయాలన్నారు.

విద్యావేత్త పరిమి మాట్లాడుతూ, కనీసం ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు అయినా మాతృభాషలో చదువుకొనే అవకాశం లేకపోవడం తెలుగు పిల్లల దురదృష్టమన్నారు. పుస్తక మహోత్సవం వల్ల పిల్లలకు పుస్తకాలతో అనుబంధం పెంచుకొనే అవకాశం లభిస్తోందన్నారు. నిర్విరామంగా పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్న సంఘాన్ని అభినందించారు.

మాజీ అధ్యక్షుడు వెంకట నారాయణ మాట్లాడుతూ, రోజురోజుకూ పుస్తక పాఠకుల సంఖ్య తగ్గడం దురదృష్టమన్నారు. వ్యవస్థలో కీలకస్థానాల్లో ఉన్న వ్యక్తులు పుస్తకాలకున్న స్థానాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల సమాజానికి పరోక్షంగా చాలా నష్టం జరుగుతోందన్నారు. మేధావులు, ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకొని పరిష్కారాలను ఆలోచించుకోవాలని కోరుకున్నారు. పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడ పుస్తక మహోత్సవం జరుగుతోందని విజయవాడ బుక్ ఫెస్టివల్ కార్యదర్శి కె.లక్ష్మయ్య, అధ్యక్షులు టి.మనోహరనాయుడు అన్నారు. ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు ప్రతి ఏటా ఈ పుస్తక పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం పుస్తకప్రియుల పాదయాత్ర నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త పరిమి పాదయాత్రకు నాయకత్వం వహించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, రచయితలు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు, బి.ఆంజనేయ రాజు, చలపాక ప్రకాష్, అరుణ్‌కుమార్, జామిందార్, చింతా వెంకటేశ్వర్లు, పూజాల వెంకట నారాయణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నాకు నచ్చిన సాహిత్యం..



విజయవాడ కల్చరల్, జనవరి 1 : కేతు విశ్వనాథరెడ్డి సాహితీ వేదికపై తనకు నచ్చిన, ప్రభావితం చేసిన సాహిత్యంపై విద్యార్థులు, రచయితలు ప్రసంగించారు. రచయిత బండ్ల మాధవరావు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అనేక పుస్తకాలు చదవడం అలవరచుకోవాల్సిన అభ్యసనం అని బండ్ల మాధవరావు అన్నారు. టీచర్స్, విద్యార్థులలో పుస్తక పఠనాన్ని అభివృద్ధి చేయడం కోసం పనిచేయాలి. టీచర్స్ పాఠ్యాంశాల రచయితలను వారి పాఠశాలకు పిలిచి వీలైతే పిల్లలకు పరిచయం చేయడం వలన పిల్లలకు సాహిత్యం పట్ల అభిరుచి ఏర్పడే అవకాశం వుంటుందన్నారు.



● సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని పి.ఎస్.ఎస్.జి. చిన్మయి మాట్లాడుతూ, రచయిత సుధామూర్తి అంటే నాకు ఎంతో ఇష్టమని సరళమైన భాషలో ఆమె రాసే సాహిత్యం ఎంతో అద్భుతంగా వుంటుందన్నారు. సుధామూర్తి రచించిన 3 వేల స్టిచెస్ రచనలను ముంజులూరి కృష్ణకుమారి తెలుగులో 3 వేల అల్లికలు పేరుతో అనువాదం చేశారని ఆ పుస్తకాన్ని తాను చదివానని తెలిపారు. జీవిత అనుభవాలు సారంగా రచించిన ఈ కథలు తన జీవితంలో దేవదాసి వ్యవస్థను ఎలా రూపుమాపిందో అద్భుతంగా కథా రూపంలో వివరించారని, ఆవిడ చేసిన ప్రయత్నం రెండుసార్లు అపజయం ఎదురైనా మూడోసారి విజయాన్ని సాధించారన్నారు. ఆ మార్పుకి నోచుకొన్న వ్యక్తుల వారసత్వం 3 వేల మంది కలిసి ఓ శాలువాని కుట్టి సుధామూర్తి సత్కరించారన్న విషయాన్ని ఆమె చెప్పి ప్రశంసలు అందుకున్నారు.

● జనవికాస విద్యా సంస్థలో ఏడవ తరగతి చదువుతున్న లక్ష్మీ హిరణ్మయి మాట్లాడుతూ, తాను చదివిన 'సడాకో కాగితపు పక్షులు' పుస్తకాన్ని గురించి వివరించారు. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం సడాకో అనే ఓ చిన్నారి బ్లడ్ క్యాన్సర్‌కి గురవడం, ఆమె ఓ స్నేహితురాలు 'వెయ్యి కాగితపు పడవలు చేయడం వల్ల బ్లడ్ క్యాన్సర్ తగ్గిపోతుందని' చెప్పడంతో 300 పడవలు చేసిన తదుపరి ఆ చిన్నారి చనిపోయే ట్రాజెడీ కథను వినిపించారు. యుద్ధాల వలన వేలాది ప్రాణాలు పోతాయని విషయాన్ని పెరుగుతూ ఆ చిన్నారి ప్రసంగం సాగింది. మందరపు హైమావతి మాట్లాడుతూ, 'నగ్నముని కొయ్యగుర్రం మీద' ప్రసంగించారు. ఇంద్రవల్లి రమేష్, గడ్డం విజయారావులు కత్తి పద్మారావు రచనలు, బౌద్ధం మీద ప్రసంగించారు. కొప్పర్తి రాంబాబు శ్రీ రమణ గురించి, తాను రికార్డ్ చేసి యూ ట్యూబ్‌లో పెడుతున్న కథల గురించి మాట్లాడారు. డాక్టర్ సుధాకర్, సుబ్రమణ్యం, కొప్పర్తి రాంబాబు, వరప్రసాద్, కోటయ్య, శ్రీ శ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరయ్యలు మాట్లాడారు.


● ఆదివారం ఏదో ఒక పుస్తకం చదువుతా :

కార్తీక్, రెడ్డిగూడెం

నేను గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాను. వారంలో ఆరు రోజులు స్కూల్ పాఠాలు, హోం వర్కులు చేసుకుంటాను. ప్రతి ఆదివారం నచ్చిన పుస్తకాన్ని చదువుతుంటాను. ఎక్కువగా అంబేద్కర్ పుస్తకాలు చదువుతాను.

ఆల్ ఇన్ వన్... ఓ సీక్రెట్

పుస్తక మహోత్సవంలో చిన్న పిల్లల పుస్తకాల్లో ఓ పుస్తకం ప్రత్యేకార్షణగా నిలుస్తోంది. ఇంగ్లీషు ఆల్ఫాబెట్స్, అంకెలు, జంతువులు, ఫ్రూట్స్ వంటి చిత్రాలు, వాటి పేర్లు ఇంగ్లీష్, హిందీలో ఉంటాయి. ఆల్ ఇన్ వన్ పేరుతో ఉన్న ఈ పుస్తకం వెల రూ.320లు. పుస్తక మహోత్సవంలో స్టాల్ నంబర్ 175లో ఉన్న నవనీత్ ఎడ్యుకేషన్ లిమిటెడ్‌లో అందుబాటులో ఉంది.



ముస్లింలకు ప్రత్యేకం..

పుస్తక మహోత్సవంలో తెలుగు, ఇంగ్లీష్ పుస్తకాలు అన్ని స్టాల్స్‌లో కనిపిస్తాయి. ఒక స్టాల్‌లో మాత్రం ఉర్దూ, అరబిక్ పుస్తకాలు ఉంటాయి. ఈ స్టాల్‌లో మొత్తం అన్నీ ముస్లింలకు సంబంధించిన పుస్తకాలే ఉంటాయి. స్టాల్ నంబర్ 152లో ఏర్పాటు చేసిన శాంతిమార్గం పబ్లికేషన్స్‌లో ఈ పుస్తకాలు ఉన్నాయి. హదీసు దీపాలు, మహనీయ మహమ్మద్ ఆదర్శ జీవితం, రంజాన్ నెలలో రఫీ ఏం చేస్తాడు, మహమ్మద్ ప్రవక్త మహితోక్తులు పుస్తకాలు ముస్లింలను ఆకర్షిస్తున్నాయి. ఇవి కాకుండా ముస్లిం చిన్నారులకు ఇస్లాం, అరబీ వాచకం వంటి పుస్తకాలు ఇక్కడ కొలువుదీరాయి.



అంబేడ్కర్ ఆనవాళ్లు..

భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించారు. ఇది అందరికీ తెలిసిన విషయం. అంబేడ్కర్ ఒక్క రాజ్యాంగాన్ని మాత్రమే రచించలేదు. భారతీయ సమాజంలో నాటి పరిస్థితులు, అసమానతలు, వాటికి పరిష్కారాలను సూచిస్తూ కొన్ని పుస్తకాలు రాశారు. అంబేడ్కర్ రాసిన రాతలు, చేసిన ప్రసంగాలకు సంబంధించిన పుస్తకాలను అంబేడ్కర్ రాజగృహ పుస్తక మహోత్సవంలో అందుబాటులో ఉంచింది. స్టాల్ నంబర్ 164లో ఈ పుస్తకాలు ఉన్నాయి. అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంతోపాటు అంబేడ్కర్ రచనలు, ప్రసంగాలు, అంబేడ్కర్ యాన్ ఎకానమిస్ట్ అండ్ ఎక్స్‌ట్రార్డనరీ, ది అన్‌టచ్‌బులిటీ వంటి పుస్తకాలతోపాటు వివిధ పుస్తకాలు ఈ స్టాల్‌లో ఉన్నాయి.



ఆధ్యాత్మికతకు ప్రత్యేకం..

ఓం సాయి కోటి, లలితా విష్ణు సహస్ర నామాలు, మన ఆచారాలు-సంప్రదాయాలు.. ఇవన్నీ ఆధ్యాత్మికతకు సంబంధించిన పుస్తకాలు. పుస్తక మహోత్సవంలో స్టాల్ నంబర్ 168లో రాజమండ్రికి చెందిన గొల్లపూడి వీరాస్వామి సన్స్‌లో అన్ని ఆధ్యాత్మికత పుస్తకాలు కొలువుదీరాయి. సాయిబాబు, శ్రీ వేంకటేశ్వర స్వామి, లలితా సహస్ర నామాలు, విష్ణు సహస్ర నామాలు, దేవీ భాగవతం వంటి పుస్తకాలు స్టాల్‌లో అందుబాటులో ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్)

కొత్త సంవత్సరాన గిరిజనులకు పట్టాలు

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక, జనవరి 1 : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలో గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తోందని, గిరిజనులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాంగదయ్య రెడ్డిగూడెం మండలం, అన్నారావుపేటకు చెందిన ఎనిమిది మంది గిరిజనులకు 11.44 ఎకరాలకు సంబంధించి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేశారు. అదేవిధంగా విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు తాడేపల్లి 13



గిరిజనులకు పట్టాలు అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

యానాది కుటుంబాలకు గృహనిర్మాణ సహాయం కింద రూ.8,19,000 మెగా చెక్కు అందజేశారు. రెడ్డిగూడెం మండలం, ఎ.కొండూరుకు చెందిన 77 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చే బోర్‌వెల్స్ విద్యుదీకరణకు సహాయం కింద రూ.6.70 లక్షల మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇటీవల ప్రత్యేక కమిటీలో ఆమోదం పొందిన గిరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం అందించే రూ.1,80,000కు అదనంగా గిరిజనుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోనికి తీసుకొని అదనపు సహాయం అందిస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ, వాసవీ మహిళా మండలి (వీఎంఎం), నాబార్డుకు అభినందనలు తెలిపారు.

జిల్లా న్యాయాధికారికి కృష్ణా కలెక్టర్ శుభాకాంక్షలు



మచిలీపట్నం, జనవరి1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారికను కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాకోర్టుకు వెళ్లిన ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్ పి.రాజాబాబును సోమవారం జిల్లా అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జేసీ అపరాజిత సింగ్, డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, జెడ్పీ సీఈవో జ్యోతిబసు, డీఈవో తాహెరా సుల్తానా, డీఎంఅండ్‌హెచ్‌వో గీతాబాయి వివిధశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అవనిగడ్డ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్‌బాబు కలెక్టర్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

» బొప్పరాజు వెంకటేశ్వర్లు



విజయవాడ, 1 జనవరి (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగులంతా సమస్యల పరిష్కారానికి చేయి చేయి కలిపి, సంఘటితం కావాలని, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఏపీ రెవెన్యూ భవన్‌లో కేక కటింగ్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బొప్పరాజు పాల్గొని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత క్రియాశీలకంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏపీజేఏసీ అమరావతిలోని అన్ని అనుబంధ సంఘాల సమస్యలను ప్రాధాన్యక్రమంలో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం సంఘటితంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి కమిటీ నాయకులు, మహిళా కమిటీ, సిటీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు కృష్ణమోహన్, వి.గోపాలకృష్ణారావు, ఎ.రవీంద్రబాబు దంపతులు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, జనవరి 1 : 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు దంపతులు, జస్టిస్ ఎ.రవీంద్రబాబు దంపతులు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయిలకు అధికారులు ఆలయ మర్యాదలు కల్పించగా.. అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం, ఆశీస్సులు, శేషవస్త్రంను వేదపండితులు అందజేశారు. అలాగే రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేకప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ దుర్గమ్మను దర్శించుకున్నారు



హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి

● దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తజనం..

2024 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం దుర్గమ్మను దర్శించుకునడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనం, ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. ఏర్పాట్లను ఈవో కేఎస్ రామారావు, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

● దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎం జగన్

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం 2024 క్యాలెండర్‌ను సోమవారం సీఎం జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ముందుగా ఈవో రామారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రికి వేద ఆశీస్సులు, ప్రసాదం అమ్మవారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

● అన్నవితరణ, అభివృద్ధి పనులకు విరాళం

దుర్గగుడిలో అన్నవితరణ, అభివృద్ధి పనులకు విజయవాడ అయ్యప్పనగర్‌కు చెందిన తలారి సూరిబాబు కుమారుడు కోడలు ఈశ్వర్ దుర్గానాగేంద్రప్రసాద్ ప్రీతి సౌజన్య దంపతులు సోమవారం రూ.4,48,015 విరాళం అందజేశారు.

● ధర్మపథం వేదికపై..

ధర్మపథం వేదికపై సోమవారం నటరాజ నృత్యాలయం బృందం నృత్య నీరాజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయన శ్రీనివాసరావు శిష్య బృందం ఆంధ్ర నాట్య ప్రదర్శన ఇచ్చింది. తిలోత్తమ, హేమలీలాలాస్య, పవిత్ర, కుందన వర్షిణి, ప్రవల్లిక, కీర్తి, రుత్విక్, పూజ తదితరులు అభినయించారు.

● రేపట్నుంచి భవానీ దీక్షల విరమణ

బుధవారం ఉదయం 6.30 గంటలకు భవానీదీక్షల విరమణలు పురస్కరించుకుని హోమగుండాలలో అగ్ని ప్రతిష్ఠాపన చేస్తారు. శత చండీ యాగానికి శ్రీకారం చుడతారు. 7వ తేదీ వరకు దీక్షల విరమణలు కొనసాగుతాయి. 7వ తేదీ ఆదివారం మహాపూర్ణాహుతితో దీక్షల విరమణ కార్యక్రమం ముగుస్తుంది.

ప్రభుత్వంతో అమీ తుమీ..

» నిద్రాహారాలు మాని మున్సిపల్ కార్మికుల సమ్మె తీవ్రం

నందిగామ, జనవరి 1 : మునిసిపల్ కార్మికుల సమ్మెతో పట్టణం మురికి కూపంలా మారింది. వారంరోజులుగా వివిధ రూపాల్లో ఉద్యమం చేస్తున్నా పాలకులు వారి వైపు కన్నెత్తి చూడలేదు. తమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై కార్మికులు మండిపడుతున్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకూ ఉద్యమాన్ని ఆపేది లేదని భీష్మించారు. పట్టణాల్లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడ చూసినా



ప్రైవేటు వ్యక్తులు రాకుండా రాత్రివేళ కార్యాలయాల వద్ద కావలి కాస్తున్న మున్సిపల్ కార్మికులు

చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతోంది. అపార్ట్‌మెంట్‌లో చెత్త సేకరణ జరగకపోవడంతో డబ్బాలు చెత్తతో పొర్లిపోతున్నాయి. మరో వైపు అధికారులు ప్రైవేటు వ్యక్తులతో పారిశుధ్య పనులు చేయించాలని ప్రయత్నిస్తున్నారు. దాంతో రాత్రిళ్ల కార్యాలయం వద్దనే నిద్రిస్తూ పారిశుధ్య పనిముట్లు బయటకు వెళ్లకుండా కార్మికులు జాగ్రత్త పడుతున్నారు. ఎవరైనా పనులకు వస్తే తగిన మూల్యం తప్పదని హెచ్చరిస్తున్నారు. కార్మికుల సమ్మెకు ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుండటంతో ప్రభుత్వంతో అమీతుమీకి సిద్ధమయ్యారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

ఇబ్రహీంపట్నం/గొల్లపూడి/జి.కొండూరు, జనవరి 1 : గుంటుపల్లి గ్రామంలో వైసీపీని వీడిన బట్టురాజు, మంచాల చిన్నాలతో పాటు పలువురికి మాజీమంత్రి ఉమా పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

● కొండపల్లిలో సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులకు ఉమా సంఘీభావం తెలిపారు. కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పండుగ పూట కార్మికులను పస్తులుపెట్టిన పాపం జగన్‌కు తగులుతుందన్నారు.

● రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో వైసీపీకి చెందిన గోవాడ వెంకటేశ్వరరావు, చందు రమణబాబు, సూరిబాబు, చిన్నారావు, రాఘవా, సుధీర్, సాయి, ప్రవీణ్, ఫరీద్, మహేష్‌లు సహా మరో 50 కుటుంబాలను గొల్లపూడిలో ఉమా పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు.



ఉమా సమక్షంలో పార్టీలోకి చేరికలు

● జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీలో ఉమా పాల్గొని సూపర్ సిక్స్ పథకాల కర పత్రాలను పంచిపెట్టారు. టీడీపీ నాయకులు అంకెం సురేష్-ఇందిరా ప్రియదర్శిని, జి.కొండూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉమా ఆవిష్కరించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నాగుమోతు రాజా

కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్

కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, 1 జనవరి (ఆంధ్రజ్యోతి) : కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా నాగుమోతు రాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడేళ్ల కాలానికి ఆయన అధ్యక్షుడిగా ఉంటారు. సోమవారం కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులుగా కాజ వెంకట సత్య చలపతిరావు, కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు, ప్రధాన కార్యదర్శిగా అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శులుగా రావి శరత్‌బాబు, చెన్నుపాటి వినయ్, కోశాధికారిగా పొట్లూరి చంద్రశేఖరరావులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి పాలడుగు వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గత కార్యవర్గానికి వీడ్కోలు సత్కారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి రవాణా రంగ సమస్యలను తీసుకువెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రవాణా రంగానికి ఊపిరిలూదేందుకు నూతన కార్యవర్గం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



డెడ్‌లైన్ దాటిపోయింది సారూ..

» ప్లకార్డులతో టిడ్కో లబ్ధిదారుల నిరసన..

ఎన్నికలు పూర్తయిన ఆరు మాసాల్లో టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇస్తామని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సారుకు ధన్యవాదాలు. రూపాయికే లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్న హామీ నిలబెట్టుకోని సీఎం జగన్‌సారుకు కృతజ్ఞతలు.. అంటు లబ్ధిదారులు సోమవారం ప్లకార్డులతో పట్టణంలో టిడ్కో గృహ సముదాయం వద్ద వినూత్న నిరసన తెలిపారు. తాజాగా ఇచ్చిన డెడ్ లైన్ డిసెంబరు 31లోగా లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయిస్తామన్న హామీని నేరవేర్చలేక పోయారన్నారు. - జగ్గయ్యపేట

విద్యాశాఖ ఏడీగా మనోహర నాయక్

మచిలీపట్నం టౌన్, జనవరి 1 : జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఏడీ పోస్టులో సోమవారం వి.మనోహర నాయక్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మనోహర నాయక్ పదోన్నతిపై డీఈవో కార్యాలయంలో ఏడీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డీఈవో తాహెరా సుల్తానా, ఏడీ 1 అజీజ్, సూపరింటెండెంట్ పవన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలపై డీఈవోతో కలసి మంగళవారం ఉదయం ఎంఈవోలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	119, 127, 138
చికెన్ విత్ స్కిన్	226
చికెన్ స్కిన్‌లెస్	236

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.85

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు సహకరించాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 1 : జవహర్ నవోదయ విద్యాలయంలో 2024 విద్యా సంవత్సరానికి జరిగే ప్రవేశ పరీక్షకు విద్యాశాఖ నుంచి సహకారం అందించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ కోరారు. సోమవారం విజయవాడలోని కార్యాలయంలో కమిషనర్ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వేలేరు నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు ఇచ్చే శిక్షణ పద్ధతులు, వివిధ పోటీల్లో పాల్గొని సాధించిన పతకాల గురించి వివరించారు. జనవరి 20న జరుగనున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష సంయుక్త కృష్ణాజిల్లాలోని 22 కేంద్రాల్లో 4,407మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలు, సదుపాయాలు తదితర విషయాలలో విద్యాశాఖ సహకారం కావాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యాశాఖ కమిషనర్‌ను కోరారు.

రాష్ట్రంలో నూతన మార్పులు

నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పోరంకి టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బోడె ప్రసాద్, కానూరులో వెలగపూడి శంకరబాబు..

పెనమలూరు, జనవరి 1 : నూతన సంవత్సరంలో రాష్ట్రంలో నూతన మార్పులు జరుగుతాయని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, శ్రేణులకు ఆయనతో పాటు, పార్టీ నాయకులు వెలగపూడి శంకరబాబు, అనుమోలు ప్రభాకరరావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బోడె మనోజ్(సన్నీ)లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. పోరంకి, కానూరు టీడీపీ కార్యాలయాల్లో బోడె ప్రసాద్, శంకరబాబులు నూతన సంవత్సర కేకులు కోసి టీడీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయ ఆనంద్ ప్రసాద్, కుర్రా నరేంద్ర, షేక్ బుజ్జి, మొక్కపాటి శ్రీనివాస్, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, వీరంకి కుటుంబరావు, సంగెపు రంగారావు, దేవినేని రాజా, సుదిమళ్ల రవీంద్ర, అన్నే ధనయ్య, జంపాన గుర్నాథం, బోడె సురేంద్ర, శొంఠి శివరాం ప్రసాద్, బలగం కొండ, గుంటుపల్లి శ్రీనివాస్, దండమూడి సాయిసుధ, వల్లూరు అన్నపూర్ణ, షేక్ షకీలా, సయ్యద్ షాహీనా, మల్లంపాటి విజయలక్ష్మి, వీరాస్వామి, రాజాబాబు, తోటకూర సుబ్బారావు, ఇమాం, షేక్ సలీం, రఫీ, ఇబ్రహీం పాల్గొన్నారు.

కంకిపాడులో..

కంకిపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను పార్టీలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పోరంకి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పులి శ్రీనివాసరావు, కొండా నాగేశ్వరరావు, ఏనుగ జయప్రకాష్, జనసేన పార్టీ నాయకులు పవన్, రబ్బాని, కాపు సంక్షేమ సంఘం నాయకులు పచ్చిపాల రాజా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కంకిపాడు పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యాలయ బాధ్యుడు బొప్పూడి శివరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జరుగు శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉయ్యూరులో నూతన సంవత్సర వేడుకల్లో వైవీబీ

ఉయ్యూరులో..

ఉయ్యూరు : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్‌కు టీడీపీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఆయన నివాసంలో పలువురు పార్టీ నాయకులు, అభిమానులు కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి కేక్ కట్ చేయించారు. పార్టీ నాయకులు వేమూరు శ్రీనివాసరావు, జంపన శ్రీనివాసరావు, పైడయ్య, చలపాటి శ్రీను, అజ్మతుల్లా, యుగబాబు పాల్గొన్నారు.

● నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమ వారం ఉయ్యూరు పట్టణ, మండల పరిధి గ్రామాల్లో చర్చిలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముంగిళ్లలో మహిళలు రంగు రంగుల ముగ్గులు తీర్చిదిద్దారు. తెల్లవారు జామున, ఉదయం నుంచి భక్తులు చర్చిలు, ఆలయాలకు వెళ్లి ప్రార్థనలు, పూజలు చేశారు. ఆర్సీఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో టీడీపీ నాయకులు దేవినేని గౌతమ్, స్మిత పాల్గొన్నారు.



గన్నవరంలో కేక్ కట్ చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరంలో..

గన్నవరం : ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేకును నాయకులతో కలసి యార్లగడ్డ కట్ చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, నియోజకవర్గానికి మంచి రోజులు రానున్నాయన్నారు. అందరు సమష్టిగా కలసి పనిచేయాలని చెప్పారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుందని చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని చెప్పారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి పూల బొకేలు అందజేసి యార్లగడ్డకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆళ్ల గోపాలకృష్ణ అంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, గొడ్డళ్ల చిన రామారావు, ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, కోనేరు సందీప్, ఆళ్ల హనుక్, పుట్టా సురేష్, జాస్తి శ్రీధర్, దొంతు చిన్న, బచ్చుల బోస్, చిరుమామిళ్ల సూర్యం, గూడవల్లి నరసయ్య, నరేంద్ర, మూల్పూరి సాయికళ్యాణి, మండవ లక్ష్మీ, గుజ్జర్లపూడి బాబూరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, దండు సుబ్రమణ్యం రాజు, జూపల్లి సురేష్ మేడేపల్లి రమా, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీలు పడమట రంగారావు, వెంకటేశ్వరరావు, రంగబాబు, తులసీ మోహన్, జాస్తి ఫణిశేఖర్, కొల్లా ఆనంద్‌కుమార్, సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, మండవ అన్వేష్ పాల్గొన్నారు.



ఉయ్యూరు ఆర్సీఎం చర్చిలో కేక్ కట్ చేస్తున్న దేవినేని గౌతమ్, స్మిత దంపతులు

సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయంలో...

గన్నవరం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ జయసూర్య కేక్ కట్ చేశారు. నేరాల నియంత్రణకు అందరు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ట్రైనీ డీఎస్పీ శ్రీవేద, సీఐలు కనకారావు, నవీన్ నరసింహమూర్తి, శ్రీనివాస్, వెంకట నారాయణ, సూర్యనారాయణ, ఎస్సైలు శ్రీనివాస్, నాగరాజు, నవీన్, రాజు, సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొని డీఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రముఖ న్యాయవాది కెవి రమణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.



గన్నవరం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో..

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు : యువత కేరింతలు, ఆనందోత్సాహాల నడుమ మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పలుచోట్ల ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రంనుంచే గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకల సందడి ప్రారంభమైంది. ఎక్కడికక్కడ డీజేలు నృత్యాలతో యువత హోరెత్తించారు.

సర్పంచ్‌లు ఐక్యంగా ఉద్యమించాలి

ఆకునూరు(ఉయ్యూరు), జనవరి 1 : గ్రామ పంచాయతీలు, సర్పంచ్‌లకు రాజ్యాంగం కల్పించిన హక్కులు. నిధులు, విధులు హరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాల్లా తయారు చేస్తున్న సందర్భంలో ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తిమోతి, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్ పిలుపు నిచ్చారు. ఆకునూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 3న మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాంబర్ ఆధ్వర్యంలో సదస్సు పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. సాయిపురం సర్పంచ్ షేక్ జాన్ బాషా, మద్రివాడ సర్పంచ్ వంపుగడల ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

21వ రోజూ కొనసాగిన అంగన్వాడీల దీక్షలు

గన్నవరం, జనవరి 1 : సమస్యలు పరిష్కరించే వరకూ తమ పోరాటం ఆపేది లేదని అంగన్వాడీలు స్పష్టం చేశారు. గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న ధర్నా సోమవారానికి 21వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నికల ముందు జగన్‌రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల గడచిన కనీస వేతనం ఇవ్వటం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇచ్చి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్‌ల ప్రమోషన్‌లకు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలన్నారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా మార్చాలన్నారు. మల్లంపల్లి ఆంజనేయులు, మిరపా నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, సాంబ, శాంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు



అంగన్వాడీలతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేత తుమ్మలపల్లి హరికృష్ణ, అంగన్వాడీల జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

తాళాలు పగల కొట్టి ఏం సాధించారు..

కంకిపాడు : అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల కొట్టి ఏం సాధించారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం, తెలుగుదేశం పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీలు నడి రోడ్డుపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హరికృష్ణ మాట్లాడుతూ, చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు కడుపు నిండా అన్నం పెట్టే అంగన్వాడీలు గత 21 రోజులుగా అర్ధాకలితో అల్లాడు తున్నారన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల కొట్టి ప్రభుత్వం ఏం సాధించిందని ప్రశ్నించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులను ప్రభుత్వ ఉన్నతాధికారులు సమ్మె విరమించాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు. యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు రమాదేవి మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బొప్పూడి శివరామకృష్ణ, కొండా నాగేశ్వరరావు, ఏనుగ జయప్రకాష్, సీపీఎం కార్యదర్శి తాడంకి నరేష్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు నళిని కుమారి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మానవత



మొక్కలు నాటుతున్న మానవత సభ్యులు

ఉయ్యూరు, జనవరి 1: పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా గుర్తెరగాలని మానవత స్వచ్ఛంద సంస్థ ఉయ్యూరు శాఖ చైర్మన్ కొలసాని రవికుమార్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఉయ్యూరులో సోమవారం సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, మానవాళికి ఆక్సిజన్ అందించేందుకు చెట్లు పెంచాలన్నారు. సంస్థ ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రవి సుధాకర్, ఎం అనిల్‌కుమార్, నాగకుమార్, రవికిషోర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సాయం

హనుమాన్‌జంక్షన్ : జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులకు మానవత స్వచ్ఛంద సంస్థ హనుమాన్‌జంక్షన్ శాఖ రూ.10వేలు సాయం అందజేసింది. సోమవారం మానవత కార్యాలయంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు సాయం అందజేశారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో బాపులపాడు మండలానికి చెందిన జి. గోపిక, పి.లావణ్య, ఎం హర్షిత, పి.శివసాయి ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి బాక్సిం గ్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులకు అవసరమైన ఢిల్లీ ప్రయాణ ఖర్చులను మానవత అందజేసింది. కార్యక్రమంలో మానవత జంక్షన్‌శాఖ అధ్యక్ష కార్యదర్శులు కూరెళ్ల సుభాచారి, కళ్లేపల్లి నారాయణరావు, వడ్డి రాజేశ్వరరావు, గంటా సత్యనారాయణ, జేవీవీ.సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, చెక్కా సుబ్బారావు, చలం పాల్గొన్నారు.

రిక్షా కార్మికులకు టైర్లు, ట్యూబులు అందజేత

తోటి వారికి సాయపడడంలోనే నిజమైన మానవత్వం దాగి ఉంటుందని పేద వర్గాలకు సాయం అందించడానికి స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ట్రస్ట్ కార్యాలయలంలో ఆయన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రిక్షా కార్మికులకు టైర్లు, ట్యూబులు అందించారు. ఆదిత్య బధిర విద్యార్థులతోపాటు పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. ముందుగా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు తుమ్మల చిట్టియ్య పూలమాలవేసి నివాళి అర్పించారు.



రిక్షా కార్మికులకు టైర్లు, ట్యూబులు అందజేస్తున్న వీరమాచనేని సత్యప్రసాద్

చర్చిలకు కేక్‌లు పంపిణీ

ఉంగుటూరు, జనవరి 1 : మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అనగాని చారిటబుల్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. నందమూరుకు చెందిన అనగాని చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ అనగాని సురేష్ ఆధ్వర్యంలో ఇందుపల్లి, నందమూరు, మధిరపాడు, మానికొండ, బొకినాల, చికినాలలోని సుమారు ముప్పై చర్చిల్లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మురాల రాజు, వీరంకి జగదీష్, అనగాని అంజి, పతంగి శివ పాల్గొన్నారు.



నందమూరు చర్చికి కేక్ పంపిణీ చేస్తున్న అనగాని ట్రస్ట్ ప్రతినిధులు

శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి యార్లగడ్డ విరాళం

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : అంపాపురంలో శ్రీకృష్ణదేవాలయ నిర్మాణానికి టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేసిన లక్ష రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు సోమవారం సర్నాల బాలాజీ అందజేశారు. గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించిన విరాళం లక్షతో పాటు ప్రసాదంపాడు యువజన నాయకుడు సర్నాల బాలా జీ 25వేలు, కొమ్మినేని రామారావు 10వేలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలివేటి కిషోర్, బెనర్జీ, దండుబోయిన శ్రీను, చిలకంటి శ్రీనివాసరావు, శివనాగరాజు, కొలుసు తిరుపతయ్య, కాట్రు బోస్, గోళ్ల కొండలరావు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావాలని పూజలు

హనుమాన్‌జంక్షన్/రూరల్, జనవరి 1 : రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని టీడీపీ సీనియర్ నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, గన్నవరం టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించాలని కోరుతూ ఆళ్ల గోపాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో కూడిన కండువా, స్వామి వారి చిత్రపటం గన్నవరం పార్టీ కార్యాలయంలో యార్లగడ్డకు అందజేశారు. అనంతరం మచిలీపట్నం వెళ్లి టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావును కలిసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, నాయకులు కసుకుర్తి అర్జునరావు, వెనిగళ్ల జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అభయాంజనేయస్వామి ఆలయం వద్ద టీడీపీ నాయకులు

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	119, 127, 138
చికెన్ విత్ స్కిన్	226
చికెన్ స్కిన్‌లెస్	236

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.85

న్యాయవాదులు ఆదర్శంగా ఉండాలి : దేవానంద్



లాయర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి దేవానంద్

గుడివాడ : న్యాయవాదులు యువతకు ఆదర్శంగా నిలవాలని మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానంద్ అన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్-2024 క్యాలెండర్‌ను స్వగృహంలో ఆయన ఆవిష్కరించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శాంతకుమార్, రాష్ట్ర సభ్యులు గుంటి సురేష్‌బాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డేవిడ్‌రాజు, సభ్యులు ఎ.బ్రహ్మేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, జాల సంజీవ్, మాణిక్యాలరావు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.





బూరగడ్డ వేదవ్యాస్, కొల్లు రవీంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేతలు



కొనకళ్ల సోదరులను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు



గుడివాడలో వెనిగండ్ల రాముకు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



మండలి బుద్ధప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు మహిళలు

నూతన సంవత్సర జోష్

• టీడీపీ, జనసేన నేతలకు శుభాకాంక్షల వెల్లువ

మచిలీపట్నం టౌన్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. టీడీపీ నేతల ఇళ్లు, పార్టీ కార్యాలయాలు ప్రజాప్రతినిధుల కార్యాలయాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే అభిమానులతో కిటకిటలాడాయి. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ తన కార్యాలయంలో జనసైనికుల సమక్షంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, జనసేన నాయకులు పెద్ద ఎత్తున వచ్చి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలను గజమాలలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమకు తెలుగు మహిళలు లంకిశెట్టి నీరజ, వసంతకుమారి, పద్మజ, కార్పొరేటర్‌లు చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు. **బంటుమిల్లి :** నాగేశ్వరరావుపేటలో పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఇంటనూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో అభిమానలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. **గుడివాడ :** నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెనిగండ్ల కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సురేష్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ పాల్గొన్నారు. ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజినీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీనివాస ఇండస్ట్రీస్ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు మహిళలు, కార్యకర్తలు బుద్ధప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపరు. జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు, గుడివాక శేషుబాబు ఇళ్ల వద్ద కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. గాంధీక్షేత్రం వద్ద జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ నేతృత్వంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. **అవనిగడ్డ రూరల్ :** మండల టీడీపీ నేత యాసం చిట్టిబాబు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఘంటసాల రాజమోహనరావు, యలవర్తి చిన్నా, ముళ్లపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్‌ను మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుడివాక శేషుబాబు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. **మోపిదేవి :** టీడీపీ కార్యాలయం వద్ద కేక్‌ను ఎంపీపీ రావి దుర్గావాణి కట్ చేసి పార్టీ నాయకులకు పంచారు. **కోడూరు :** మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావుకు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ నేతలు ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల టీడీపీ, జనసేన నేతలు అన్నారు కోడూరు ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మర్రే గంగయ్య, పాలడుగు ఆనందరావు, పెద్ది భాస్కరరావు, మాచర్ల భీమయ్య, కాగిత రామారావు, బడే వీరబాబు, బడే గాంధీ, తోట దామోదర్ తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా తన నివాస గృహంలో కేక్ కట్ చేయగా, పెద్ద సం ఖ్యలో ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



కాగిత కృష్ణప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు



కేక్ కట్ చేస్తున్న జనసేన నేత బండి రామకృష్ణ



కొల్లు నీలిమకు శుభాకాంక్షలు...



కోడూరులో బండే శ్రీనివాసరావుకు సత్కారం



గుడివాడ మండల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గద్దె పుష్పరాణి



పామర్రులో వర్లకుమార్ రాజాకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు మహిళలు

చిన్నారుల సందడి



కూచిపూడి : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల ప్రజానీకం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వాకిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్ది సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు కేకులు కట్ చేసి ఉత్సాహంగా గడిపారు.

మండల పరిషత్ కార్యాలయాల్లో



అవనిగడ్డ మండల కార్యాలయంలో..

గుడివాడ రూరల్ : నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో ఏ.వెంకటరమణ, ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు, గుడివాడ మార్కెట్ యార్డు ఛైర్మన్ మట్టా నాగమణి, ఎంఈవో విజయ్, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నా యకులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తుంగల సుమతిదేవి కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ సభ్యులు, ఈవోపీడీవో శైలజాకుమారి, పంచాయతీ కార్యదర్శి యలవర్తి రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎంపీడీవోఆర్.శ్రీనివాస్, ఈవోపీఆర్డీ నాగ రేవతి, రైతు విభాగ కార్యదర్శి కొండవీటి వెంకట నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పామర్రు :** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఎంపీడీవో రామకృష్ణ, ఈవోపీఆర్డీ జయప్రకాష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నానికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

నూతన ఏడాదిలో ప్రజలకు శుభం కలగాలి : ఎమ్మెల్యే కొడాలి



జడ్పీ ఛైర్‌పర్సన్ హారికకు శుభాకాంక్షలు

గుడివాడ : నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. రాజేంద్ర నగర్‌లోని స్వగృహంలో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో పి.పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పెడన :** మంత్రి జోగి రమేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రి, జడ్పీ ఛైర్‌పర్సన్లు విందు ఏర్పాటు చేశారు. **పామర్రు :** పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కేక్ కట్ చేశారు. పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



జేసీ, డీఆర్వోలకు అధికారుల శుభాకాంక్షలు

మచిలీపట్నం టౌన్ : జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద డాక్టర్ అపరాజితా సింగ్‌కు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డ్వామా పీడీ జి.వి. సూర్యనారాయణ, డీఆర్డీఏ పీడీ ప్రసాద్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీ, ముడా వీసీ రాజ్యలక్ష్మి, డీఎస్‌వో పార్వతి, డీపీవో నాయక్, డీఆర్వో పెద్ది రోజా, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. **పెడన :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) నాయకులు డీఈవో తాహెరా సుల్తానాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఐకమత్యంగా ఉండాలి : డీఎస్పీ

గుడివాడ : అందరూ ఐకమత్యంగా కలిసి మెలిసి, శాంతియుతంగా ఉండాలని డీఎస్పీ పి.శ్రీకాంత్ కోరారు. గుడ్‌మెన్‌పేటలో నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కట్ చేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

గుడివాడ రూరల్ : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గుడివాడ రూరల్ మండలం లక్ష్మీనగర్ కాలనీకి చెందిన దొండపాటి అరవింద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుచ్చికాయలపూడిలోని తన స్నేహితుడి ఇంటి వద్ద నుంచి అరవింద్ సోమవారం తెల్లవారుజామున గుడివాడ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు ఎస్సై ఎన్.లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రెండు బైక్‌లు ఢీ... ముగ్గురికి గాయాలు

మోపిదేవి : ఎదురెదురుగా వస్తున్న బైక్‌లు ఢీకొని ముగ్గురు వ్యక్తులకు గాయాలైన ఘటన మోపిదేవిలో జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగింది. మోపిదేవి వైపు నుంచి చల్లపల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం, చల్లపల్లి వైపు నుంచి మోపిదేవి వైపు వస్తున్న వాహనం ఎస్.విహార్ సమీపంలో ఢీ కొన్నాయి. రెండు ద్విచక్ర వాహనాలపై ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాల య్యాయి. గాయపడిన వారిని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించారు. మోపిదేవి పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ఆటపాటలతో అంగన్వాడీల నిరసన



బంటుమిల్లిలో ఆటలాడుతూ నిరసన

బంటుమిల్లి : అంగన్వాడీ వర్కర్స్ సమ్మెలో భాగంగా సోమవారం ఆటపాటలతో నిరసన తెలియజేశారు. ప్రజా సంఘాల నాయకులు మాజేటి శివశ్రీనివసరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, అజయ్‌ఘోష్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** అంగన్వాడీలను ప్రజాప్రతినిధులు చులకనగా చూడటం తగదని అంగన్వాడీల సంఘం ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు. అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం 21రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని రమాదేవి సందర్శించారు. సంఘం సోషల్‌మీడియా ప్రతినిధి కె.లక్ష్మి, కొడాలి ఉమారాణి, చిన్నారి, రాజేశ్వరి, లక్ష్మి, సీఐటీయూ నేతలు గంగాధర్, మూళ్లపూడి విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు చైతన్యవంతం కావాలి : గోపు



మచిలీపట్నం టౌన్, జనవరి 1 : నూతన సంవత్సరంలో రైతులు చైతన్యవంతమవుతూ తమ హక్కుల కోసం ఉద్యమించాలని తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. బందరు మండలం కానూరు గ్రామంలో సోమవారం రైతు సదస్సు, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, 2024లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, రైతుల కష్ట సుఖాలపై దృష్టి సారిస్తుందన్నారు.

మంగళగిరి సదస్సుకు సర్పంచ్‌లు తరలిరావాలి

గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిధులను దారి మళ్లిస్తున్నా కేంద్రం నోరుమెదకపోవడం దారుణమని నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాకరాల సుభాష్‌చంద్రబోస్(సురేష్) ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్‌లు నిధులను దారి మళ్లిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వమే పంచాయతీల నిధులను దారిమళ్లిస్తే ఎవరు చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జరిగే రాష్ట్ర సర్పంచ్‌ల సమావేశానికి సర్పంచ్‌లు పెద్ద ఎత్తున తరలిరావాలని సురేష్ పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు సింగాల రాధాకృష్ణ, కన్నె భాస్కరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

గుడివాడ : ఏపీఎన్జీవో గుడివాడ తాలుకా యూనిట్ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. గుడివాడ తాలుకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఫరీద్‌భాషా, జి.రాజేంద్రప్రసాద్, సభ్యులు సోమశేఖర్, మహేష్, శ్రీనివాస్, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెడనలో ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రం పునరుద్ధరణ

పెడన : బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పునరుద్ధరించారు. గత ఏడాది కళాశాల పరీక్షా కేంద్రాన్ని రద్దు చేశారు. కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయడం పట్ల అప్పట్లో విమర్శలు వచ్చాయి. రీజినల్ తనిఖీ అధికారి (ఆర్ఐవో) రవికుమార్ కళాశాలను పరిశీలించిన అనంతరం కళాశాలలో ఇంటర్ పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని పునరుద్ధరిస్తున్నట్టు ప్రకటించారు. ఆర్ఐవో రవికుమార్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బొడ్డు ప్రసాద్‌లకు అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి, వరుదు నిరంజన్, ఉదయభాస్కర్, శిరీష, గంగాధర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు నూతన వస్త్రాల పంపిణీ

తోట్లవల్లూరు: ఓరుగంటి నాగభూషణం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్‌లో 60 మంది పేదలకు వస్త్రాలను పంపిణీ చేసి అన్నదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఓరుగంటి సుబ్బారావు సహకారంతో జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యు లు చాగంటి సాంబిరెడ్డి, చక్కా ఉదయభాస్కర్, పిట్టు వెంకటేశ్వరరావు తదితదరులు పాల్గొన్నారు. గరికపర్రు, కుమ్మమూరు గ్రామాల్లో బీవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బొమ్మారెడ్డి వెంకటరెడ్డి సహకారంతో 300 మందికి స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్, కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మచిలీపట్నం టౌన్, జనవరి 1 : ఆర్టీసీలో పనిచేసి రిటైరయిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సంఘ నాయకుడు టి.వి. విశ్వేశ్వరరావు కోరారు. బెల్ కంపెనీ ఆడిటోరియంలో సోమవారం రిటైర్డు ఉద్యోగుల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి ఏ. వాణిశ్రీ, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, డా. కె.వి. శివప్రసాద్, సంఘ కార్యదర్శి బి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో అయోధ్య అక్షితల పంపిణీ



గుడ్లవల్లేరు : అయోధ్య శ్రీరాముడి అక్షితలు గుడ్లవల్లేరులో సోమవారం ఇంటింటికీ పంచారు. వార్పురోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకువచ్చి పంపిణీ చేశారు. గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైవీసీ ప్రసాద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్ కుమార్, మురాల సుబ్రహ్మణ్యం, దేవిశెట్టి రామకృష్ణ, కొండాలమ్మ ఆలయ డైరెక్టర్ కొమ్మనబోయిన రవిశంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

చల్లపల్లి : చల్లపల్లి వాసవీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం వైశ్య బజార్‌లోని వాసవీక్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 45 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ టి.సాయి మణికంఠ రోగులను పరీక్షించి వైద్య సేవలందించారు. దింటకుర్తి జ్యోతి, అనూష, సత్యవాణి, కుసుమ పాల్గొన్నారు.

చర్చిలలో నూతన సంవత్సర ప్రార్థనలు

గుడివాడ : కొత్త ఏడాదిలో ప్రజలందరికీ శుభం కలగాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజులు అన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆర్‌సీఎం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మౌంట్ కార్మెల్ చర్చి ఫాదర్లు గుజ్జుల మైఖేల్, చింతా రాకేష్, జాన్ హరీస్, గుడ్‌మెన్ పేట విచారణగురువులు తోట సునీల్, ఎం.లూయిస్‌రాజులు నూతన సంవత్సర సందేశాన్ని అందించారు. కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, బెజ్జం సువర్ణరాజు, సభ్యులు సెబాస్టియన్, ఆంతోని, క్రీస్తురాజు, భాస్కర్, వి.జీవరత్నం, విచారణపరిధిలోని సిస్టర్స్ ఉపదేశకులు, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు. చల్లపల్లి, : నూతన సంవత్సర వేడుకలు చల్లపల్లి మండలంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సాలిపేట ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాదర్ ఎం.జోసెఫ్, ఫాదర్ జోజిబాబు, ఫాదర్ పి.బాలస్వామి క్రీస్తు శాంతి సందేశాన్ని వివరించారు.

బాధితుడికి రూ. 10 వేల సాయం

మచిలీపట్నం టౌన్ : విశ్వబ్రాహ్మణ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న తేజకు సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. గడ్డం రాజు, ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీర్, పినిశెట్టి వేణు, సుదర్శన్, కొండా, శ్యామ్, భాస్కర్ పాల్గొన్నారు.